# బలహీనత

-రవిశంకర్ శుక్లా

సాయంత్రం ఐదు అయినట్లుగా ఆఫీసులోని అజంతా వాల్‌క్లాక్ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఐదు సార్లు మెలోడియస్‌గా మోగింది.

అనిరుధ్ వెంటనే తన పనిని ముగించి తన బీరువాకి లాక్ చేశాడు.

గంట క్రితమే అతని బాల్య మిత్రుడు సుమన్ ఆఫీసుకి ఫోన్‌చేసి అనిరుధ్‌ని తని ఇంటికి అహ్వానించాడు.



ఎందుకు అహ్వానించాడో...ఏమిటో.. ఏ విషయమూ తెలీదు. కాని ఇద్దరూ కలిసి చాలా రోజులైంది.

ఠంచన్‌గా 5-30కి ఇంటికి చేరుకునే తను ఈరోజు అనుకోకుండా సడెన్‌గా మిత్రుని వద్దకి వెళ్తున్నాడు. భార్య ఫాల్గుణికి తను రావడం లేటౌతుందని ఇన్‌ఫాం చెయలేదు.

త్వరగానే వెళ్ళిపోదామని తనకు తాను నచ్చచెప్పుకుంటూ స్కూటర్ డ్రైవ్ చేసుకొంటూ సుమన్ ఇంటికి చేరుకున్నాడు.

సుమన్ కూడా అప్పుడే ఆఫీసు నుండి వచ్చినట్లుంది, అనిరుధ్‌ని చూడగానే "వెల్‌కమ్ అనిరుధ్" అంటూ ఆహ్వానించాడు.

"అంతా క్షేమమా? కలవడమే మానేశావు" అని కుశల ప్రశ్నలడిగాడు సుమన్.

"అంతా కుశలమేరా, నువ్వెలా ఉన్నావు? వదినగారు వచ్చారా లేదా? పిల్లలు కనబడడం లేదేంటి?" అని ఒక్కసారిగా అందరి గురించీ వాకబు చేశాడు అనిరుధ్.

"అంతా కుశలమేరా. నీలిమ ఇప్పుడే ఆఫీసు నుండి వచ్చింది. రాహుల్, ప్రియాంకలు ట్యూషన్‌కి వెళ్ళారు" అని బదులిచ్చాడు.

"ఏమిట్రా విశేషం ఫోన్‌చేసి మరీ ఇంటికి రమ్మన్నావు?" అని అడిగాడు.

"ఏమీలేదురా ఈ రోజు నా బర్త్ డే, నీతో సెలబ్రేట్ చేసుకుందామని పిలిచానంతే" అన్నాడు.

"నీలూ ఎవరొచ్చారో చూడు" అని భార్యను పిలిచాడు

నీలిమ ఫ్రెష్ అయి బయటికి వచ్చింది.

"బాగున్నారా అన్నయ్య గారూ ఫాల్గుణి ఎలా ఉంది? పిల్లలు బాగున్నారా" అడిగింది.

అనిరుధ్ అంతా క్షేమమని బదులిచ్చాడు.

"ఈ మధ్య రొటీన్ లైఫ్‌లో అందరం చాలా బిజీ అయిపోయాం! ఎవరికీ ఊపిరి పీల్చడానికి సమయం దొరకడం లేదు" అంది నీలిమ.

"అవును. నిజమే ఉదయం లేవడంతో మొదలయ్యే పనులు సాయంత్రం పడుకునే వరకూ పూర్తవడం లేదు' అన్నాడు అనిరుధ్.

"అవున్రా ఇటు ఇంట్లోనూ అటు ఆఫీసులోనూ ఓవర్‌లోడ్ వల్ల క్రష్ అయిపోతున్నాము"అన్నాడు సుమన్'

"సండేలు వస్తే ఫంక్షన్లూ, పెండింగ్ పనులకే టైం సరిపోతోంది" అంది నీలిమ.

"అసలు రిలాక్స్ అవనిదే బ్రెయిన్ ఫ్రెష్ అవదన్న ఉద్దేశ్యంతోనే ఈరోజు నా బర్త్‌డే మిషతో నిన్నూ పిలిచాను' అన్నాడు సుమన్.

నీలిమ టీతో, స్నాక్స్‌తో వచ్చింది.

సుమన్ పిల్లలు ట్యూషన్ నుండి "హేపీ బర్త్ డే" డాడీ అంటూ వచ్చారు.

"గుడ్ ఈవినింగ్ అంకుల్" అంటూ అనిరుధ్‌నీ విష్ చేశారు. అనిరుధ్ తిరిగి విష్ చేశాడు.

"ఆంటీ, సన్నీ, బన్నీ వచ్చారా" అని అడిగారు.

"లేదు వాళ్ళు ఇంటివద్దే ఉన్నారు" బదులిచ్చాడు.

ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణలు నడుస్తూనే ఉన్నాయి. సమయం కొవ్వొత్తిలా కరిగిపోతూనే ఉంది.

బాల్యం నుండి మొదలుకొని వాళ్ళ కాలేజ్ లైఫ్ అప్పటి ఫ్రెండ్స్, వాళ్ళుచేసిన అల్లరి ఏవేవో మాట్లాడుకున్నారు.

"డిన్నర్ రెడీ" అంటూ వచ్చింది నీలిమ.

"నువ్వు అరేంజ్ చెయ్యి మేమిప్పుడే వచ్చేస్తాము" అన్నాడు సుమన్.

"లెటజ్ హావెడ్రింక్" అన్నాడు సుమన్.

"డ్రింకా?" ఆశ్చర్యంగా అడిగాడు అనిరుధ్.

"నీకు మధ్యనిషేధం వర్తించటం లేదన్నమాట" అన్నాడు సుమన్.

"లేదురా! పర్మిట్ తీసుకొన్నాను" అన్నాడు సుమన్.

"ప్రతి క్షణం టెన్షన్‌లో చచ్చే ఈ జీవితంలో రోజూ ఒకపెగ్ కొట్టందే నాకు నడవదు" చెప్పాడు.

"నేను త్రాగడం ఎప్పుడో మానేశానురా" అన్నాడు అనిరుధ్.

"అదేంటిరా కొత్తగా చెబుతున్నావు. డ్రింక్ లేకుండా మనం ఎప్పుడైనా పార్టీలు చేసుకున్నామా?" అంటూ గతాన్ని గుర్తు చేశాడు.

"పోటీ పడి మరీ ఫుల్ బాటిల్స్‌ను ఖాళీచేసేవాళ్ళం కదరా" అన్నాడు.

అనిరుధ్ మాట్లాడలేదు. సుమన్ స్కాచ్ విస్కీ బాటిల్ మూతను తీసి "చూడూ వాసన ఎంత బాగుందో?" అన్నాడు.

"ఈ ఒక్కసారికి తాగి తిరిగి మానేయ్" సుమన్ సలహా ఇచ్చాడు.

సుమన్ మాటలకీ, వాసనకీ అనిరుధ్ మనసు చెదిరిపోయింది.

ఓ వైపు తన భార్యపై చేసిన ప్రమాణం మరోవైపు మళ్ళీ తాగాలనే కోరిక డైలమాలో పడిపోయాడు అనిరుధ్.

సుమన్ మాట్లాడుతూనే గ్లాసెస్‌లో విస్కీ పోసి, సోడా మేకర్‌తో సోడా తయారు చేసి విస్కీతో మిక్స్ చేసి అందులో ఐస్ క్రిస్టల్స్ వేసి

"కమాన్ అనిరుధ్ చీర్స్" అంటూ గ్లాస్‌ని అనిరుధ్‌కి అందించాడు.

అటు లైట్ మ్యాజిక్, చిల్డ్ విస్కీ గ్లాస్ స్పర్శ, వాసనకి లొంగిపోయాడు.

సిప్ చేద్దామని గ్లాస్‌ని నోటివద్దకి తీసుకెళ్ళగానే "ట్రింగ్ ట్రింగ్" అంటూ పక్కనే ఉన్న ఫోన్ మ్రోగింది.

రిసీవర్ ఎత్తి హలో అన్నాడు అనిరుధ్.

అవతల నుండి

"సుమన్ అన్నయ్యగారా? నమస్కారం! నేను ఫాల్గుణిని మాట్లాడుతున్నాను" విన్పించింది.

వెంటనే అనిరుధ్ షాక్ నుండి తేరుకుని విస్కీ గ్లాస్‌ని పక్కన పెట్టేసి "నేను... అనిరుధ్‌ని" చెప్పాడు.

"ఏమిటండీ మీకోసం నేనూ పిల్లలూ ఎంత గాబరాపడిపోయాము. మీకోసం మేము వెతకని చోటులేదు" చెప్పింది.

మీ గురించి "సుమన్ అన్నయ్యగారినీ అడిగి తెలుసుకుందామని ఫోన్ చేశాను' చెప్పింది.

"అయాం వెరీసారీ ఫాల్గుణీ. త్వరగానే వచ్చేద్దామనుకొన్నా! కాని మాటల్లో పడి మరిచిపోయాను. ఈరోజు సుమన్ బర్త్‌డే ఇదిగో అరగంటలో వచ్చేస్తాను" చెప్పాడు.

"సుమన్ అయాం సారీరా. నేను ఇక త్రాగనని ఫాల్గుణిపై ప్రమాణం చేశాను. ప్లీజ్ ఫోర్స్ చేయకు" చెప్పాడు అనిరుధ్.

"ఏదీ నాలాగే నువ్వూ నీలిమ మీద ప్రామిస్ చెయ్యి" అంటూ నీలిమని పిలిచాడు.

నీలిమ మెరిసే కళ్ళతో సుమన్ చెంతకి వచ్చింది.

-రవిశంకర్ శుక్లా
ఇ.నం.11-29
హుజూరాబాద్-505468.
ఫోన్:2087.

# ప్రియారామన్ కోరిక



శుభ సంకల్పం లాంటి ఉత్తమ చిత్రాంలో నటించే అవకాశం పొందిన ప్రియారామన్ తాను ఒక ప్రత్యేక నటిని అన్న ఫీలింగ్‌లో పడిపోయింది. "ఫలానా పాటలో ఫలానా డ్రెస్ సరిపోతుందని ఏ డైరెక్టరైనా అంటే నేను సరే నంటాను. ఎందుకంటే నా అందాలను దర్శకుడే బాగా చూపగలడు కాబట్టి." అని అంటోన్న ప్రియారామన్ గ్లామర్ పాత్రలు మిస్‌కాకూడదనుకొంటోంది.

-రంజన్.